మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 25.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 170 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

సోమవారం, సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 1-02 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 1-23 వరకు. వర్జ్యం: ఉదయం 6-25 నుంచి ఉదయం 7-14 వరకు. రాహుకాలం: ఉదయం 7-51 నుంచి ఉదయం 9-15 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-25 నుంచి పగలు 1-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-15 నుంచి రాత్రి 7-04 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



**రిషబ్ పంత్‌కు 27 కోట్లు**

ఐపీఎల్ చరిత్రలో రికార్డు ధర

అయ్యర్లను వరించిన అదృష్టం

శ్రేయాస్‌కు 26.75 కోట్లు, వెంకటేశ్‌కు 23.75 కోట్లు

ఐపీఎల్ మెగావేలం-2025

› 12

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# కేటీఆర్‌పై కేసుల కుట్ర

## కక్షగట్టిన రేవంత్ సర్కార్! అరెస్టే లక్ష్యంగా ఫిర్యాదుల పరంపర

ప్రభుత్వ వైఫల్యాల్ని ఎండగడుతుండటంతో కేటీఆర్‌ను టార్గెట్ చేసిన ప్రభుత్వ పెద్దలు

అరెస్టు తప్పదని పదేపదే ప్రకటనలు అందుకే

ముఖ్యమంత్రి సహా నేతల హూంకరింపులు

కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే ఆరు కేసులు

కేంద్రమంత్రి అమిత్‌షాపై చార్మినార్ కేసు కొట్టివేత.. కేటీఆర్‌పై మాత్రం కొనసాగింపు


కక్షపూరిత ధోరణితో అనేక ఠాణాల్లో కేసులు

కాంగ్రెస్‌కు వంతపాడుతున్న బీజేపీ నేతలు

అక్రమ అరెస్టులకు భయపడేది లేదంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కాంగ్రెస్ పాలనలో కేటీఆర్‌పై నమోదైన కేసులు**

1. గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన.. సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు
2. ఎన్నికల నిబంధనావళి ఉల్లంఘన ఆరోపణలు.. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు
3. మేడిగడ్డలో అనుమతి లేకుండా డ్రోన్ వాడారని అభియోగం మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు
4. ముఖ్యమంత్రిని 'చీప్ మినిస్టర్' అన్నందుకు సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు
5. మహారాష్ట్ర ఎన్నికలు, మూసీ ప్రాజెక్టుపై వ్యాఖ్యలు ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు
6. సమావేశంలో నిరసనపై చార్మినార్ స్టేషన్‌లో కేసు



హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు నిత్యం ప్రయతిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ కక్ష పెంచుకున్నదా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఆయనను నిలువరించేందుకు అడ్డదారులు వెతుకుతున్నదా? ఎలాగైనా కేటీఆర్‌ను అరెస్ట్ చేసి ఆయనను జైల్లో వేసేందుకు కంకణం కట్టుకున్నదా? కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ చట్ట వ్యతిరేకంగానైనా అరెస్ట్ చేయాలనే కుట్ర మొదలు పెట్టిందా? అందుకే కేటీఆర్ కేవలం నిరసనలు తెలిపినా సరే కేసులు పెడుతున్నదా? ఒకే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేయించడమే కాకుండా ఇలా అక్రమ కేసులు నమోదు చేస్తూ కేటీఆర్‌ను వేధించాలని చూస్తున్నదా?' అంటే రాజకీయ విశ్లేషకులు 'అవును' అనే సమాధానమిస్తున్నారు. కేటీఆర్‌ను ఎలాగైనా అరెస్ట్ చేయాలనే పనిలోనే సీఎం › 2వ పేజీలో

## నేడు మానుకోటలో మహాధర్నా

దళిత, గిరిజన రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం

హాజరుకానున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 5



## మినీ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మార్చి నుంచి సర్కార్ పాత వేతనమే ఇస్తున్నది

రూ.7,800 ఇస్తుండటంతో తీవ్ర ఇక్కట్లు

పెండింగ్ బిల్లులూ విడుదల చేయాలి: కేటీఆర్ › 5

# కేసీఆర్ స్ఫూర్తితో 29న దీక్షా దివస్

జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు చేపడుతం

'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో..' అని 2009 నవంబర్ 29న దీక్ష చేశారు

రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజది

కేసీఆర్ వెంట నిలబడిన 3.5 కోట్ల మంది

ఇప్పుడూ అవే పరిస్థితులు, నిర్బంధాలు

మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం

26న జిల్లాల్లో సన్నాహక సమావేశాలు

33 జిల్లాలకు ఇన్‌చార్జుల నియామకం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 2



# మహా కలవరం!

## మహారాష్ట్ర ఫలితాలతో రాష్ట్ర కాంగ్రెస్‌లో గుబులు

అక్కడి ఎన్నికల్లో ఓటమి ప్రభావం మన రాష్ట్రంపైనా పడుతుందా?

పార్టీ పరిస్థితిపై నేతల్లో అంతర్మథనం

6 గ్యారెంటీలపై సాగించిన ప్రచారం తేడా కొట్టడంతో మరింత ఆందోళన

ఇప్పటికే ప్రజావ్యతిరేకత సంకేతాలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురీత తప్పదేమోనని పార్టీ వర్గాల్లో చర్చ

హైదరాబాద్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీకి ఘోర పరాభవం ఎదురవడం తెలంగాణ కాంగ్రెస్ నేతలను కలవరపాటుకు గురిచేస్తున్నది. అక్కడ 44 స్థానాల నుంచి 16 స్థానాలకు పతనమై అతిపెద్ద పరాజయాన్ని మూటగట్టుకోవడంతో ఇక్కడి నేతల్లో అంతర్మథనం మొదలైంది. ఈ 'మహా' ఓటమి ప్రభావం తెలంగాణపై పడుతుందనే గుబులు వారిలో కనిపిస్తున్నది. వరుస ఓటములతో రోజురోజుకూ పార్టీ పరిస్థితి దిగజారుతున్నదన్న › 6వ పేజీలో

## నేడు ఢిల్లీకి సీఎం

ముఖ్యమంత్రి అయ్యాక 27వసారి..

అధిష్ఠానంతో భేటీ కానున్న రేవంత్ › 6



## మాజీ సర్పంచుల నిరసనపై ఉక్కుపాదం

అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురి అరెస్ట్

బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

అరెస్టులే ప్రజాపాలనా?: యాదయ్యగౌడ్

న్యాయంగా తమకు చెల్లించాల్సిన బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఆందోళనకు దిగుతుంటే.. ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. పెండింగ్ బిల్లుల కోసం నిరసనకు దిగుతున్నవారిపై అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తున్నది. ఇప్పటికే నవంబర్ 4న 'చలో హైదరాబాద్' పేరిట నిరసన చేపట్టగా ఉక్కుపాదం మోపిన కాంగ్రెస్ సర్కార్.. తాజాగా ఆదివారం మహా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనను అడ్డుకున్నది. నిరసనకు యత్నించిన జేఏసీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. › 6

## తెలుగు రాష్ట్రాల్లో పేలిన

# భూ బాంబ్!

## రాయదుర్గం భూములపై 'నమస్తే' కథనంతో సంచలనం

10 వేల కోట్ల విలువైన సర్కారు స్థలం హాంఫట్

అప్పనంగా పంచుకున్న ఆంధ్రప్రదేశ్ నేతలు

డీల్ కోసం బయ్యర్‌ను తెచ్చిన మాజీ ఎంపీ

మధ్యలో దూరి సెటిల్ చేసిన తెలంగాణ మంత్రి

ముఖ్యనేత బ్రదర్‌ను కలుపుకెళ్లిన అమాత్యుడు

ఇద్దరికీ కలిపి 16 ఎకరాల భూమి పంపకం

40 ఎకరాలు ఏపీ మాజీ ఎంపీ భర్త పేరుపైకి!

ఓ తెలుగుదేశం ఎమ్మెల్యేకు ఐదెకరాల వాటా

తెలంగాణ పోలీసు అధికారికి రెండెకరాలు!

అఫిడవిట్ ఇచ్చిన లాయర్‌కు రూ. 50 కోట్లు



హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): 'ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమి కొడతాం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతరవేస్తం' కాళోజీ నినాదం ఇది. పొలిమేర దాటిన ప్రాంతేతరులు ఇప్పుడు ప్రాంతం వాళ్లను కలుపుకొని మళ్లీ వచ్చారు. రాయదుర్గం కొండకు కన్నం పెట్టారు. రూ. 10 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా పప్పు బెల్లాల్లా పంచుకొని బిగ్‌షాట్‌కు బేరం › 5వ పేజీలో



## గౌతమ్ అదానీకి బంగ్లాదేశ్ షాక్!

› 7

విద్యుత్తు ఒప్పందాలను సమీక్షిస్తామని ప్రకటన

ఇప్పటికే ఒప్పందాలను రద్దు చేసుకున్న కెన్యా

అదానీ అమెరికా కేసుపై సుప్రీంకోర్టులో పిటిషన్

ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్

## నేటి నుంచి పార్లమెంట్

డిసెంబర్ 20 వరకు శీతాకాల సమావేశాలు

వక్ఫ్ సహా 16 బిల్లులపై చర్చించే అవకాశం!

అదానీ, మణిపూర్ అంశాలపై ఉభయసభల్లో నిలదీతకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు › 7



## క్లస్టర్.. కారిడార్.. పేరేదైనా కత్తి రైతులపైనే!

పరిశ్రమ ఏదైనా భూసేకరణ తప్పదు

సీఎం ప్రకటనతో రైతుల్లో మళ్లీ గుబులు

రేవంత్ చెప్తున్న ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకూ అవకాశం

ప్రభుత్వం బలవంతంగా ముందుకెళ్తే కోర్టుకు వెళ్లే యోచనలో అన్నదాతలు › 5

## 'నాకు డబ్బులొద్దు.. కమిట్‌మెంట్ ఇవ్వు?'

ఫిర్యాదు కోసం వెళ్తే లైంగికంగా వేధిస్తున్నరు

హయత్‌నగర్ ఎస్సైపై మహిళ ఆరోపణలు

సివిల్ కేసు పరిష్కరించనందుకే ఆరోపణ: సీఐ

రాచకొండ కమిషనరేట్‌లో మరో వివాదం › 6

## మరో రైతు బలవన్మరణం

తగ్గిన దిగుబడితో మనస్తాపం

బోరు వేసినా ఫలితం శూన్యం

అప్పులు తీర్చే మార్గం కానరాక

మెదక్ జిల్లాలో రైతు ఆత్మహత్య › 6

## తెలంగాణలో చలి పంజా

› 9

కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు

సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 9 డిగ్రీల కంటే తక్కువ నమోదు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 80 | Ex Farm Live Bird kg 107 | Dressed with Skin kg 187 |
| | Retail Live Bird kg 129 | Skin Less kg 213 |

Conditions Apply.

Issued in the interest of consumers



తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న స్థలం యజమానులు కొండకళ్ల శ్రీకాంత్, కొండకళ్ల మణికాంత్ కుటుంబ సభ్యులు

## పట్టా భూముల్లోంచి మంత్రి జూపల్లి రోడ్డు!

మా భూముల మధ్యలోంచి తన జాగకు రోడ్డు

మాకు చెప్పకుండానే పనులు చేపట్టారు..

అధికార్లు, పోలీసులే దగ్గరుండి వేయిస్తున్నరు

అనుమతిలేకున్నా అధికారబలంతో దౌర్జన్యం

మా భూముల వద్దకు మమ్మల్నే పోనిస్తలేరు

అత్తాపూర్‌లో భూమి యజమానుల ఆవేదన

రహదారి పనులు అడ్డుకుని ఆందోళన

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 24: తమ పట్టా భూముల నుంచి సమాచారం లేకుండానే.. ఎలాంటి అనుమతులు లేకుండానే మంత్రి జూపల్లికి చెందిన స్థలానికి రోడ్డు వేస్తున్నారని, ఇందుకు జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, పోలీసులు దగ్గరుండి సహకరిస్తున్నారని అత్తాపూర్‌కు చెందిన బాధిత యజమానులు ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రి జూపల్లి, ఆయన కుమారుడు › 6వ పేజీలో

## తెలుగు మాధ్యమానికి మంగళం?

అమ్మభాషను ఆర్పేసే దిశగా రేవంత్ సర్కారు చర్యలు

ఇక నుంచి ప్రభుత్వ బడుల్లో పూర్తిగా ఇంగ్లిష్ మీడియమే

ద్విభాష పుస్తకాలిక ఉండవ్!

వచ్చే ఏడాది నుంచి అమలు చేసేందుకు సన్నాహాలు



హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): మాతృభాష తెలుగు ఇక కనుమరుగు కానున్నదా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. అమ్మభాషను అధోగతి పాలు చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు చేస్తున్న కుట్రలే ఇందుకు నిదర్శనం. సర్కారు బడుల్లో తెలుగు › 10వ పేజీలో



లగచర్ల ఘటనపై వివరాలు సేకరించేందుకు వికారాబాద్ కలెక్టరేట్‌కు వచ్చిన జాతీయ మానవ హక్కుల బృందం సభ్యులు

## 4 గంటలపాటు ఎన్‌హెచ్చార్సీ విచారణ

- జైలులో రైతులను కలిసిన మానవహక్కుల కమిషన్
- వికారాబాద్ కలెక్టర్, అదనపు కలెక్టర్‌తోనూ భేటీ
- నేడు లగచర్లలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

సంగారెడ్డి నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): లగచర్ల ఘటనపై విచారణను జాతీయ మానవ హక్కుల కమిషన్ వేగవంతం చేసింది. వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో శనివారం పర్యటించిన కమిషన్ బృందం, ఆదివారం సంగారెడ్డి జిల్లా కంది జైలులో ఉన్న లగచర్ల రైతులను కలిసింది. తమ వాళ్లను అక్రమంగా అరెస్టు చేశారని, తమకు న్యాయం చేయాలని లగచర్ల బాధిత కుటుంబాలు ఢిల్లీకి వెళ్లి చేసిన విజ్ఞప్తిపై స్పందించిన కమిషన్ రాష్ట్రానికి › 5వ పేజీలో